# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 ఆదివారం 19 ఏప్రిల్ 2026




# నిమ్మల తనయ అంబరీష్... జనం జేజేలతో కుష్!!

....టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నిమ్మల అంబరీష్... లోకేష్ యువగళంలో వెన్నంటి న ఫలితం.

ఆనాటి చెలిమికి నేడు గౌరవం....పదవి వచ్చాక బెంగళూరు నుండి గోరంట్లకు.

కోడికొండ చెక్ పోస్ట్ వద్ద భారీ స్వాగతం...- ఎదురేగిన వందలాది వాహనాలు.

నిమ్మలకు పునర్వైభవం....కార్యకర్తలు, అభిమానుల హర్షాతిరేకాలు

క్రేన్లతో గజమాలలు, అడుగడుగునా బాణాసంచా, నిమ్మల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు.

చిత్రావతి నది వద్ద తనయునికి ఆహ్వానం పలికిన నిమ్మల కిష్టప్ప



గోరంట్ల ఏప్రిల్ 18 సీమ వార్త.

నందమూరి తారకరామారావు మొదటిసారి తెలుగుదేశం పార్టీ స్థాపించి, 18 నెలలకే అధికారం దక్కించుకున్నారు. కాగా అప్పటివరకు ఎమ్మెల్యే, ఎంపీ .అంటే ఎలా ఉంటారు అనేది తెలియని ప్రజల మధ్యలోకి ప్రజాప్రతినిధులు వచ్చే పరిస్థితి కల్పించారు.అదే విధంగా మండలవ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపారు.కేవలం ఒకటి, రెండు సామాజిక వర్గాలకు పరిమితమైన రాజకీయ పదవులుఅన్ని సామాజిక వర్గాలకు దక్కే విధంగా ఆయన పాలనలో నూతన అధ్యాయానికి తెరతీశారు. ముఖ్యంగా జనాభా లో 65 శాతం జనాభా ఉన్న వెనుకబడిన తరగతులు( బి.సి.) లకు ప్రాధాన్యత బాగా పెరిగింది.యువత, మేధావి వర్గాలు రాజకీయాల్లోకి రావాలని ఎన్ టి.రామారావు ఇచ్చిన పిలుపుకి మంది స్పందన లభించింది. ఈ క్రమములో డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్ లు లాంటి ఉన్నత పదవులలో ఉన్నవారు సైతం టీడీపీ లోకి వెల్లువలా వచ్చి చేరారు. ఆ విధంగా రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన వ్యక్తి నిమ్మల కిష్టప్ప.అప్పట్లో యువకుడిగా ఉన్న ఆయన మొదటి సారి మండలాధ్యక్షులుగా అనంతరం ఎమ్మెల్యేగా ప్రజాభిమానంతో పదవులు పొందగలిగారు.నిమ్మల లోని చురుకైన నాయకత్వ లక్షణాలు గమనించిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నిమ్మలకి మంత్రివర్గంలో చోటు కల్పించారు. నానాటికి మారిన రాజకీయ పరిస్థితిలో నిమ్మల కిష్టప్ప రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు.అనంతరం కొత్తనీరు పార్టీలోకి రావడం పాత నీరు పక్కకు పోయినట్లు సుమారు 25 ఏళ్ల పాటు ఎలాంటి పదవులు లేకున్నా పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు.అడపదడపా అధిష్టానం పై అలకబూనడం,అధినేత ఓదార్చడం లాంటి సంఘటనలు చోటుచేసుకున్నా ఎటువంటి పరిస్థితిలోను పార్టీని వీడలేదు. ఇంతలోగా ఆయన ఇద్దరు కుమారులు సైత్గం పూర్తిస్థాయిలో పార్టీ కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కుటుంబం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ దృష్టిని ఆకర్షించింది. 2024 ఎన్నికలలో పుట్టపర్తి అసెంబ్లీ స్థానం టికెట్ కోసం నిమ్మల గట్టిగా ప్రయత్నించారు.అమరావతి వెళ్ళి అధినాయకుడు చంద్రబాబును, యువ నాయకుడు లోకేష్ ను కలసి టికెట్ ఆశించారు.టికెట్ ఇవ్వక పోవడంతో అధిష్టానంపై అలకబూనారు.కాగా బుజ్జగించిన చంద్రబాబు అధికారం ఖచ్చితంగా మనకే వస్తుంది...మందిరోజులు వస్తాయి ఓపిక పట్టాలని సూచించారు. బాబు హామీతో నిమ్మల శాంతించారు. శుభఘడియ కోసం ఎదురు చూశారు.శుభఘడియ రానే వచ్చింది. నిమ్మల కుమారుడు అంబరీష్ గతంలో జరిగిన నారాలోకేష్ యువగలం పాదయాత్రలో ఆయనతో కలసి ఎక్కువ రోజులు పాల్గొన్న సంగతి విదితమే.. ఈ నేపథ్యంలో నిమ్మల కుటుంబం పార్టీకి అందించిన సేవకు గుర్తింపు లభించింది. ఇందులో భాగంగా నిమ్మల కుమారుడు అంబరీష్ కు నేడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పదవి ఇస్తూ అధిస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అంబరీష్ బెంగళూరు నుండి స్వగ్రామం అయిన గోరంట్ల పట్టణానికి వస్తుండగా ఆయనకు కోడికొండ చెక్ పోస్ట్ వద్ద భారీ స్వాగతం లభించింది. కార్యకర్తలు, అభిమానుల హర్షాతిరేకాలు మిన్ను ముట్టాయి. వందలాది వాహనాలలో అంబరీష్ కు ఎదురేగి ఘనస్వాగతం పలికారు.భారీ ఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. సుమారు 20 ఏళ్ల అనంతరం నిమ్మల కిష్టప్ప ఇంటికి పూర్వవైభవం దక్కింది.కాగా అంబరీష్ కు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధువులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కుడికొండ చెక్పోస్ట్ వద్ద నుంచి గోరంట్లలోని నిమ్మల కిష్టప్ప ఇంటి వరకు వందలాది వాహనాలతో ర్యాలీ నిర్వహించి, డీజే శబ్దాలతో బాణా సంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, పసుపులేటి శ్రీనివాసులు, గాజుల వేణుగోపాల్, చంద్రశేఖర్, కక్కల రఘునాథరెడ్డి, గౌరాపురం శ్రీనివాసులు, గిద్దలూరి రామ్మోహన్, అంపయ్య, వెంకట రంగారెడ్డి, గంగిరెడ్డి, కట్టా నారాయణ, కట్టా రామచంద్ర, గోల్డ్ షాప్ రామాంజనేయులు, డీలర్ రమేష్, కర్ణ సోము, నవీన్, టైలర్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.















సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
ఆదివారం 19 ఏప్రిల్ 2026

# పార్లమెంటు సాక్షిగా... మహిళా బిల్లుకు ప్రతిపక్షం అడ్డు..!!

....విపక్షాల అసలు స్వరూపం బయటపడింది
....మహిళా ద్రోహులు ఎవరో తేలిపోయింది.
.....బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్.

గోరంట్ల ఏప్రిల్ 18 సీమ వార్త



నారీ శక్తికి పెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయాలన్న గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయి. లోక్‌సభలో 'మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు'ను వ్యతిరేకించడం ద్వారా తమ మహిళా వ్యతిరేక వైఖరిని ప్రతిపక్షాలు మరోసారి బహిర్గతం చేసుకున్నాయి. బయట మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే పార్టీలు, పార్లమెంట్ సాక్షిగా మహిళా హక్కులను కాలరాయడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. కోట్లాది మంది భారతీయ మహిళల కలలను చిదిమేస్తూ, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఈ చారిత్రక బిల్లును వ్యతిరేకించడం క్షమించరాని నేరం.మహిళా సాధికారత దిశగా సాగుతున్న ఈ మహా యజ్ఞాన్ని ఎన్ని శక్తులు అడ్డుకున్నా, ప్రధాని మోదీ గారి నాయకత్వంలో మహిళలకు వారి హక్కులు దక్కే వరకు మా పోరాటం ఆగదు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అదేవిధంగా శ్రీ సత్య జిల్లా లో కూడా మహిళా మోర్చా మరియు యువ మోర్చా ఆధ్వర్యం లో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.

# సమాచార మార్పిడి కోసం...
# వెలుగుకు ఫోన్‌లు!

.....మహిళల సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబాటు
.....పెనుకొండలో వెలుగు యానిమేటర్లకు 231 మొబైల్ ఫోన్ల పంపిణీ.
.... ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం.
.... పెనుగొండలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ స్పష్టం.









పెనుకొండ ఏప్రిల్ 18 సీమ వార్త.

మహిళల అభ్యున్నతి, సాధికారతకు ప్రాధాన్యతనిచ్చే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మహిళలను గౌరవించే ప్రభుత్వంగా ఇది ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత గారు పెనుకొండ నియోజకవర్గంలోని వెలుగు సంఘాల యానిమేటర్లకు 231 మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, సమాచార మార్పిడి వేగవంతం చేసేందుకు ఈ చర్య దోహదపడుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వడ్డీ రహిత రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే ఆరోగ్య, విద్యా రంగాల్లో మహిళలకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. మహిళల భద్రత, గౌరవం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.వెలుగు సంఘాల బలోపేతం, డిజిటల్ సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ మహిళలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. వెలుగు ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం పేదరిక నిర్మూలన అని, గ్రామీణ ప్రాంత మహిళలు స్వయంగా ఆర్థికంగా ఎదగడానికి ఇది దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి సాధించాయని, మహిళలకు గౌరవం పెరిగిందని అన్నారు.ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. మహిళలే సమాజ అభివృద్ధికి కీలక శక్తి అన్న భావనతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నరసయ్య, ఇతర అధికారులు, కూటమి నాయకులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి -- ఆపదలో ప్రాణదాతలు కండి



8 వేల మందితో మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి
సీఎం చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలి
అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 18 సీమవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించు కుని ఈ నెల 20న మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించా లని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని వివిధ శాఖల అధికారులతో శనివారం ప్రజావేదికలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న - మిగతా3లో

# పోలీస్, రెవిన్యూ బాస్‌లతో సునీత..!!




....మూడు మండలాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి
.....జిల్లా కలెక్టర్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తిలి
.... సత్య సాయి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఎమ్మెల్యే సునీత భేటీ
....జలధార, సిఎస్ఆర్ ఫండ్స్, ఉపాధి హామీ విధులపై చర్చించిన సునీత
....జిల్లా ఎస్పీతో శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చ

# పారాచూట్ శిక్షణలో సైనికునికి గాయాలు

.బళ్లారిలో.. పారాచూట్ శిక్షణలో తీవ్రంగా గాయపడ్డ సైనికుడు.
50 అడుగుల ఎత్తులో...417 మంది శిక్షణ పొందుతూ జారిపడ్డ సైనికుడు.



బళ్లారి, ఏప్రిల్ 18 సీమవార్త:



పి.డి.హళ్లి ప్రాంత శివారు లో జరుగుతున్న పారాచూట్ శిక్షణ సమయంలో 50 అడుగుల ఎత్తు నుంచి కిందపడటంతో ఒక ఆర్మీ కల్నల్‌కు గాయాలయ్యాయి; వెంటనే ఆయనను భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్ లో బెంగళూరుకు తరలించారు. పి.డి. హళ్లి ప్రాంతంలో సైనిక సిబ్బందికి పారాచూట్ శిక్షణ కార్యక్రమం గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం, 417 మంది సైనికులు - మిగతా3లో

# పార్లమెంట్ సాక్షిగా...మహిళా ద్రోహి రాహుల్.





... గోరంట్లలో కూటమి నేతల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం.

.... కాంగ్రెస్ పై తీవ్రంగా మండిపడ్డ....బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.

గోరంట్ల ఏప్రిల్ 18 సీమ వార్త.

భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నారి శక్తి వందన్ నాలుగు దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లును భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బిల్లును కాంగ్రెస్ కూటమి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం వల్ల మహిళ ఆత్మ గౌరవాన్ని నాశనం చేసిన రాహుల్ గాంధీ కూటమి వ్యతిరేకంగా శనివారం పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం అదేవిధంగా రాహుల్ దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జనసేన మండల కన్వీనర్ సంతోష్ బిజెపి సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి మేదర శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్ ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్ శంకర్ రెడ్డి త్రి శంకర కాటేపల్లి నరేష్ జెకె జగన్ సాయినాథ్ రెడ్డి షబ్బీర్ లక్ష్మీనరసు జయరాం నాయక్ జనసేన వీర మహిళ కావేరి కూటమి నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు

# సామాజిక నైపుణ్యాలను పిల్లల్లో అలవాటు చేయాలి.

.... పిల్లలకు స్క్రీన్ టైం (టివి, మొబైల్) వాడకం తగ్గించాలి.

.... పోషన్ పక్వాడ కార్యక్రమాలకు హాజరైన... సిడిపిఓ శాంత లక్ష్మి.

.... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు.

......గోరంట్ల మండలం లో పోషన్ పక్వాడ కార్యక్రమం హాజరైన సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి

గోరంట్ల ఏప్రిల్ 18 సీమ వార్త.





గోరంట్ల మండలంలోని ఎగువగంగంపల్లి మరియు పట్టణంలోని ముస్లిం ఏరియా లో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అయినది. పట్టణం లో జరిగిన కార్యక్రమానికి సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఈరోజు అంశం పైన తల్లిదండ్రులకు సిడిపిఓ అవగాహన కల్పించారు. సిడిపిఓ మాట్లాడుతూ ఆటల ద్వారా పిల్లలలో నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచడం ,సృజనాత్మకత మరియు సామాజిక నైపుణ్యాలను పిల్లలలో అభివృద్ధి చేయాలి అంటే పిల్లలను అంగన్వాడీ సెంటర్లలో మరియు ఇంటిలో పిల్లలతో ఆటలు, లెర్నింగ్ యాక్టివిటీస్ ,అక్షరాలు, సంఖ్యలు నేర్పించే సరదా ఆటలు ఆడించాలి. రంగులు, ఆకారాలు గుర్తించే గేమ్స్ ఆడించడం ,కథలు చెప్పడం, పాటలు పాడించడం ద్వారా భాషాభివృద్ధి పెంపొందుతుంది గ్రూప్ గేమ్స్ ద్వారా పిల్లలలో టీమ్ స్పిరిట్ పెంచడం పజిల్స్ బొమ్మలతో ఆలోచన శక్తి అభివృద్ధి చేయడం పిల్లలలో శారీరక అభివృద్ధి ,భాషాభివృద్ధి, మానసిక అభివృద్ధి ,సృజనాత్మకత, సామాజిక అభివృద్ధి పెంపొందుతాయి అందువలన పిల్లలను తల్లిదండ్రులు కనీసం రోజుకు ఒక గంట ఆటలు ఆడించాలి. వారికి కథలు పద్యాలు పాటలు ద్వారా మంచి అలవాట్లు నేర్పించాలి. ఇందుకు తల్లిదండ్రుల సహకారం చాలా అవసరం అని తల్లి దండ్రులు కు సూచించారు. అలాగే పిల్లలకు పోషక విలువలు కలిగినటువంటి ఆహారం పెట్టాలి జంక్ ఫుడ్స్ ప్యాకెడ్ ఫుడ్స్ అధిక సాల్టు చక్కెర ఉన్న ఆహారం పిల్లలకు పెట్టకూడదు. అలాగే పిల్లలకు స్క్రీన్ టైమ్ తగ్గించాలి. అని సూచించారు ఈ కార్యక్రమంలో పిల్లలకు ఎలాంటి ఆటలు ఆడించాలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమానికి సోమందేపల్లి ఎంఈఓ నాయక్ మరియు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ముఖ్య అతిథులుగా హాజరు అయినారు.అలాగే అంగన్వాడి టీచర్లు ఇందుమతి ,గీత, వెంకట శివమ్మ, నాగ జ్యోతి,జ్యోతి తదితరులు హాజరయ్యారు.

# 50 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానానికి కువైట్‌లో మహా రక్తదాన శిబిరం

టి సుండుపల్లె ఏప్రిల్ 18 సీమ వార్త





50 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ కువైట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని మహా రక్తదాన కార్యక్రమాన్ని కువైట్ లోని అదన్ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎన్ ఆర్ ఐ తెలుగు దేశం కువైట్ గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్. కోడూరి తెలియజేసారు.టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలినేని. హరిప్రసాద్ మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగావాసి. ప్రసాదబాబు పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్ ఎన్ ఆర్ ఐ,టీడీపీ కువైట్ ఏపీ టీడీపీ యూత్ (కువైట్) అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ ఖాన్,అద్దేపల్లి చిన్నరాజు, తిరుపతి రాజు, ఖదురూన్, వేణు రాజు,పెద్ద నాగూర్,కిరణ్ నాయుడు, చలపతి, రసూల్,మౌలాలి,నాని,జిలాన్,200 మంది రక్తదానం చేసారని తెలియజేసారు.ఈసందర్బంగా వెంకట్ కోడూరి మాట్లాడుతూ,తెలుగు ప్రజల గర్వకారణమైన నాయకుడు చంద్రబాబు నాయుడనియు, అభివృద్ధి అంటే ఏమిటో, పరిపాలనలో పారదర్శకత ఎలా ఉండాలో, ప్రజల కోసం పాలన ఎలా సాగాలో తన దూరదృష్టితో చూపించిన మహానేత ఆయన అని కొనియాడారు. సాంకేతికత, మౌలిక వసతులు, పెట్టుబడులు, యువతకు అవకాశాలు ఆయన చూపించిన నాయకత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఏపీఎన్ఆర్‌టీఎస్ అధ్యక్షులు డాక్టర్ రవి వేమూరి, తెలుగుదేశం గల్ఫ్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ, ఏపీఎన్ఆర్‌టీఎస్ డైరెక్టర్ అక్కిల్ నాగేంద్రబాబు, తెలుగుదేశం సెల్ చప్పిడి రాజశేఖర్ కు ధన్యవాదాలు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి విశేషంగా కృషి చేసిన ఎన్ ఆర్ ఐ తెలుగు దేశం కువైట్ సీనియర్ నాయకులు,ములకల సుబ్బారాయుడు సహకారం మరియు ధరూరి బలరాం నాయుడు ,ఉదయ్ ప్రకాశ్, ఓలేటి దివాకర్మా,లేపాటి బాబు, పొలరుపు బాబు నాయుడు,డాక్టర్ నెట్టెం కృష్ణ,కమిటీ సభ్యులు మోహన్ రాచూరి,శ్రీకాంత్ చింతల,రవి మలిశెట్టి గార్లు, దొడ్డిపల్లి సుబ్బరాజు గారు,దౌర్ల సాయి,ముస్తాక్ ఖాన్,రమేష్ చౌదరి,జహ్రా గవర్నరేట్ అధ్యక్షులు డా"కృష్ణ చైతన్య.

# ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం...

- అలరించిన విద్యార్థినీల నృత్య ప్రదర్శన
- విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గాండ్లపెంట, ఏప్రిల్ 18 సీమవార్త...



. విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల హెచ్ఎం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కృష్ణానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కొత్త ఒరవడి ద్వారా విద్యార్థులకు విన్నూతమైన పథకాలను తీసుకొస్తూ తద్వారా మెరుగైన విద్య కోసం విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ ఆకాంక్షించారు. అనంతరం ప్రతి సబ్జెక్టు నందు మేలా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు వివిధ పాటలకు నృత్యాలు ప్రదర్శించారు. అలాగే వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఎంఈఓ కృష్ణ నాయక్, పాఠశాల హెచ్ఎం ప్రసాద్ బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా సబ్జెక్టుల వారిగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఆకర్షణీయమైన బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాల ల సముదాయాల బలోపేతానికి కృషి చేసిన 13 పాఠశాలల హెచ్ఎం లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ బాబ్జాన్, స్థానిక నాయకులు, పలువురు బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్ల మాడ లో... స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రామ్స్.

... ఎంపీడీవో అంజనప్ప ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన కార్యక్రమాలు.





నల్ల మాడ ఏప్రిల్ 18 సీమ వార్త.

స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నల్లమడ మండలం వాటర్ పాజిటివ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాలు పెరిగే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులతో స్కూల్ నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది తర్వాత కేజీబీవీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రతిభావంతుల అవార్డులు అందించడం జరిగింది అందులో భాగంగా డిడిఓ నరేష్ కృష, ఎంపీడీవో అంజనప్ప,డిప్యూటీ ఎంపీడీవో మున్అఫ్ ఏవో శ్రీనివాస్ ఎస్ఓ లక్ష్మీ, రెడ్డి, ఏపీఎం గోపాల్ రెడ్డి, ఏపిఎం రఘునాథ్ రెడ్డి, నల్లమడ మండల కన్వీనర్ మైలే శివశంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్,టీచర్ లక్ష్మన్న అబ్బాస్ బాబావలి పాపారాయుడు అరవింద్ గౌడ్ నరసింహులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జలం జీవం నినాదం తో స్వచ్ఛభారత్.

.... వినాయక నగర్ కార్యక్రమాలకు హాజరైన.. డిపిఓ సమత.



గోరంట్ల ఏప్రిల్ 18 సీమ వార్త.

గోరంట్ల మండలం స్పెషల్ ఆఫీసర్ సమత ఆధ్వర్యంలో గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధి లోని వినాయక నగర్ లో జలం--జీవం" అనే ప్రధాన నినాదంతో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలోలి భాగంగా పాల్గొన్న గుత్తాబాలకృష్ణచౌదరి టీడీపీ మండల కన్వీనర్, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, ఒఎర్ మానేటిరింగ్ సభ్యులు ఉమశంకర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి,నిమ్మల శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్,హౌసింగ్ ఏఈ గణేష్, మైనారిటీ నాయకులు అజముతుల్లా,ఈశ్వర్ రోహిత్ శ్రీశైలం శ్రీనివాసులు
పాల్గొన్నరు

## కేంద్ర బిల్లులో... "లింకు" రాజకీయం.

.....డీలిమిటేషన్ ద్వారా దక్షిణ భారతదేశానికి తీవ్రమైన అన్యాయం.

.... ఇండియా కూటమికి కృతజ్ఞతలు తెలిపిన... నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నరసింహులు.

గోరంట్ల ఏప్రిల్ 18 సీమ వార్త.



మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లు. 131వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లును తెస్తున్నట్లు బిజెపి ప్రకటించింది దీనికి డిలిమిటేషన్ బిల్లును డి లింక్ చేసింది 1992లో 73 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా నాటి కాంగ్రెస్ ప్రధాని పీవీ నరసింహారావు మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారు బిజెపి మహిళపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నది మణి పూర్ లో మహిళలను వివస్త్ర చేసి బహిరంగంగా ఊరేగించిన నాడు బిజెపి కానీ మోడీ కానీ స్పందించలేదు డీలిమిటేషన్ ద్వారా ఉత్తర భారత దేశం ప్రాధాన్యత పెరిగి దక్షిణ భారతదేశం యొక్క మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాల అవసరం ఆవశ్యకత లేకుండానే దేశ రాజకీయాలు కొనసాగించాలని బిజెపి ప్రయత్నిస్తున్నది. మహిళా రిజర్వేషన్ బిల్లు నుంచి టీలిమిటేషన్ బిల్లను డి లింక్ చేస్తే సంపూర్ణ మద్దతు ఇస్తామని ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ సాక్షిగా ప్రతిపాదించిన బిజెపి కుటిల రాజకీయంతో తిరస్కరించింది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే పరిస్థితుల్లో డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించి బిల్లు పాస్ కాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ కి ప్రియాంక గాంధీ కి ఇండియా కూటమిపార్టీలకు పెను కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నరసములు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైమ్ పరిశోధనలు... ఆ ఇద్దరి కాఖీ ల పాత్రకు శభాష్ అన్న పోలీస్ బాస్.

.... ఓడి చెరువు కానిస్టేబుళ్లు లోకేశ్వర్, కరుణాకర్ రెడ్డి లకు.. ఎస్పీ ప్రశంసా పత్రాలు.

ఒడి చెరువు ఏప్రిల్ 18 సీమ వార్త.





ఒడిసి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు క్రైమ్ ఇన్వెస్టిగేషన్‌లో ప్రతిభ కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ కానిస్టేబుళ్లు కరుణాకర్ రెడ్డి, లోకేశ్వర్‌లను ప్రత్యేకంగా అభినందించారు.వివిధ కేసుల చేదనలో చురుకుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించినందుకు వీరికి క్యాష్ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి సేవలను కొనియాడుతూ, ఇదే ఉత్సాహంతో విధులు నిర్వహించాలని ప్రోత్సహించారు. ఒడిసి పోలీస్ స్టేషన్ సిబ్బంది సాధించిన ఈ గుర్తింపు స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

## నూతన వ్యవసాయ గోదామును పరిశీలించిన సింగిల్ విండో అధ్యక్షులు కన్నా నరేష్




మడకశిర ఏప్రిల్ 18 సీమ వార్త :మండల పరిధిలోని గౌడనహళ్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో నూతన వ్యవసాయ గోదాము ను సందర్శించి వాటి స్థితి గతులను సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో అధ్యక్షులు కన్నా ,క్లస్టర్ కన్వీనర్ మురళి అందుబాటులో లో ఉన్న రైతులు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో మనువాద శక్తులను ఓడించిన బహుజన, రాజ్యాంగ శక్తులు.

:-ఓబీసీ దళిత వ్యతిరేక శక్తులుగా మోడీ, బాబు, జగన్, పవన్ లు. చరిత్ర లో మిగిలి పోతారు. .

:-చట్ట సభ లలో ఓబీసీ లకు రిజర్వేషన్లు, మహిళా బిల్లు లో ఓబీసీ మహిళా కోటా అమలు చేయాలి. డా. పోతుల నాగరాజు

అనంతపురం.ఏప్రిల్ 18 సీమవార్త.




బీసీ లకు చట్ట సభ లలో 44 శాతం రిజర్వేషన్ అమలు, మహిళా బిల్లు లో ఓబీసీ మహిళా కోటా తరువాత డిలీమిటేషన్ ప్రక్రియను కొనసాగాలని పార్లమెంట్ లో రాహుల్, స్టాలిన్, మమత, అఖిలేష్, తేజస్వి, లకు చెందిన ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులు 131 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి డిలీమిటేషన్ బిల్లు ఓడించి, దేశంలో బలహీన వర్గాల, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల రాజకీయ హక్కు లను కాపాడిన నేతలగా చరిత్రలో నిలచి పోతారని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి అధ్యక్షులు పూతలు నాగరాజు అన్నారు. దక్షిణ రాష్టాలకు పార్లమెంట్ స్థానలలో జరుగుతున్న అన్యాయం పైన ఒక్కటిగా నిలబడి రాజ్యాంగ వ్యతిరేక శక్తులను, ఓబీసీ దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల హక్కులను అధికారాలను అణచి వేస్తున్న మోడీ, బాబు, పవన్, జగన్ మద్దతుగా ఉన్న ఎన్డీఏ కూటమి పార్టీ ల కుట్రలను చేదించిన వ్యక్తులు రాహుల్, మమత, అఖిలేష్, స్టాలిన్ లు చరిత్ర లో నిలిచి పోతారన్నారు.ఇది మనువాద శక్తులపైన బహుజన వాదుల విజయం అన్నారు.

నరేంద్ర మోడీ రాజ్యాంగ బద్దంగా వ్యవహరించి చట్ట సభ లలో ఓబీసీ లకు రిజర్వేషన్ అమలు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లు లో ఓబీసీ మహిళలకు కోటా అమలు చేసిన తరువాత అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల పెంపుకు సంబందించిన బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు లను అమలు కోసం 131 రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్ లో ఏకాభి ప్రాయంతో బిల్లు అమలుకు నరేంద్ర మోడీ ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైకాపా సీనియర్ నాయకుడిని పరామర్శించిన నాయకులు



మడకశిర ఏప్రిల్ 18 సీమ వార్త

పట్టణం లోని 7 వ వార్డులోని వైఎస్ఆర్సిపి నాయకులు గంగాధరప్ప అనారోగ్యం కారణంగా తన ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని సమన్వయకర్త ఈరలక్కప్ప , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై సి గోవర్ధన్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి, పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని చెప్పడం జరిగింది, అలాగే చికిత్స కొరకు 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి కార్యదర్శులు రఘునందన్, నాగభూషణ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రశేఖర్,సురంగాల నాగరాజు, నవీన్ కుమార్, రాజ్ కుమార్, ఆంజనేయులు, నరసింహమూర్తి, ఈశ్వర్, నరసింహస్వామి, మొదలగు వైఎస్ఆర్సిపి నాయకులు పరామర్శించారు.

## జమ్మానిపల్లి గ్రామం లో చంద్రన్న సంచార చికిత్స ద్వారా ప్రజల కు వైద్య చికిత్స అందిస్తున్న డాక్టర్ వినోద్ కుమార్



మడకశిర ఏప్రిల్ 18 సీమ వార్త :మండలం పరిధిలోని గౌడనహళ్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో చంద్రన్న సంచార చికిత్స 104 ద్వారా గర్భిణీలు బీపి షుగర్ జనరల్ చెకప్ లు తదితర అనారోగ్య సమస్య లకు చికిత్స అందించి వేసవి కాలం లో ప్రజలకు ఎండ తీవ్ర త అధిక ఎండలు వలన కలిగే దుష్పరిణామలు తదితర అంశాలు పై పలు సూచన లు సలహాలు వైద్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కల్లు మరి పీహెచ్ సి డాక్టర్లు వినోద్ కుమార్ ,లిఖిత, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ రెడ్డి , ఏఎన్ఎం ఉషాలత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌజన్య, ఆశా కార్యకర్త నాగమణి, క్లస్టర్ కన్వీనర మురళి, గ్రామస్థులు పేషెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# --ఇండేన్ గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సకాలంలో గ్యాస్ డెలివరీ ఇవ్వాలి

-- సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు

సోమందేపల్లి ఏప్రిల్ 18 సీమ వార్త

మండల కేంద్రానికి గ్యాస్ కొరత లేని సమయంలో పెనుకొండలోని శ్రీ రాఘవేంద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నుంచి ప్రతిరోజు 60 సిలిండర్లకు తగ్గకుండా మండల కేంద్రంలోని వినియోగదారులకు పంపిణీ చేస్తున్నారు. ఇరాన్, ఇరాక్ యుద్ధ ప్రారంభం వలన తీవ్ర గ్యాస్ కొరత ఏర్పడడంతో వినియోగదారులలో అలజడి ప్రారంభమై ముందుగానే గ్యాస్ బుకింగ్ చేసుకోవడం జరుగుతున్నది. గ్యాస్ డిమాండ్ పెరగడంతో మండల కేంద్రానికి శనివారం ఉదయం 32 సిలిండర్లు మాత్రమే ఏజెన్సీ వారు మండల కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో 60 మంది దాకావినియోగదారులు బుక్ చేసుకున్నారు. కావున సిలిండర్లు తక్కువ రావడంతో స్థానికంగా ఉన్న గ్యాస్ వారితో మండలంలోని సిపిఐ సభ్యులు వివరణ అడగగా డిమాండ్ వలన గ్యాస్ తక్కువగా వచ్చిందని వచ్చిన సిలిండర్ లో మేము పంపిణీ చేశామని చెప్పారు.



అనంతరం పెనుకొండలోని శ్రీ రాఘవేంద్ర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారిని ఫోన్ ద్వారా మండల కేంద్రానికి ఇదివరకటి లాగానే 60 సిలిండర్లు పంపాలని సిపిఐ పార్టీ సభ్యులు కోరగా అందులకు గ్యాస్ ఏజెన్సీ వారు పంపిస్తామని చెప్పి పంపకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితులలో వినియోగదారులతో కలిసి సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు హిందూపురం వైపు వెళ్లే రహదారిని దిగ్బంధనం చేశారనే విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి గ్యాస్ ఏజెన్సీతో మాట్లాడి మండల కేంద్రానికి 20 సిలిండర్లు పంపడం జరిగింది. గ్యాస్ మండల సబ్ డీలర్ మండలంలో ఒక గ్యాస్ సిలిండర్ పై అదనపు ధరతో అమ్ముకుంటూరనే గ్రామస్థులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు సబ్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. ఆ సిలిండర్లను వినియోగదారులకు సిపిఐ జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి,జిల్లా కౌన్సిల్ సభ్యులు శీలా నారాయణస్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి అంజనమ్మ ఇండేన్ గ్యాస్ వినియోగదారులు నరసింహులు, వెంకటేశులు, రామాంజనేయులు, వెంకట్ రాముడు, భాష, అలివేలమ్మ, రామాంజనమ్మ పాల్గొన్నారు.

## వైకాపా మాజీ సర్పంచుల కు ఘనంగా సన్మానం సన్మానసభ

మడకశిర ఏప్రిల్ 18 సీమ వార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు శనివారం మండలంలో సర్పంచులు సన్మాన సభ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, సభ్యులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర వక్కలిగా విభాగ అధ్యక్షులు రంగేగౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరంలోనీ సర్పంచులకు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు హారేసముద్రం - కరియన్న ఆమిదాలగొంది - గీత, బుల్లసముద్రం - రంగమ్మ, కొడిగేపల్లి - కవిత, చందకచర్ల - ప్రభావతి,చత్రం - చెన్నయ్య, గౌడనహళ్లి - పుట్టమ్మ,మన్నూరు - రామలింగమ్మ వీరిని ఘనంగా సన్మానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి సత్యనారాయణయాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్ జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి అన్సర్ ఖాన్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున, నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, మాజీకౌన్సిలర్లు పక్రుద్దీన్,



పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి,చాంద్ బాషా,రంగస్వామి, పట్టణ కార్యదర్శి రఘునందన్, సురంగాల నాగరాజు, అక్కంపల్లి నాగభూషణరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను, విద్యార్థి సంఘం నాయకులు వసీంబేగ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు అంజన్ మూర్తి, అనిల్ కుమార్ రెడ్డి, రుద్రప్ప, నారాయణస్వామి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, చిరంజీవి, రాజేంద్ర, ఓబులేష్, నరసింహమూర్తి, జగదీష్, జబిఉల్లా,కృష్ణ, నరసింహప్ప, మొదలగు వైఎస్ఆర్సిపి నాయకులు హాజరైనారు.

## పోలీస్, రెవిన్యూ బాస్‌లతో సునీత..!!

పుట్టపర్తి డెస్క్ ఏప్రిల్ 18 సీమ వార్త.

రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు నిధులు కేటాయించాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు ఎస్పీ సతీష్ కుమార్ లతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇద్దరు అధికారులతో పలు అంశాల గురించి చర్చించారు. ముందుగా కలెక్టరేట్లో కలెక్టర్ శ్యాంప్రసాద్ తో సమావేశమై నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముందుగా జలధార కార్యక్రమం కింద చేపట్టాల్సిన పనులు, వాటికి ఖర్చయ్యే నిధుల కేటాయింపులపైమాట్లాడారు. ఉపాధి హామీ నిధులు ఎంతవరకు వీటికి కేటాయించవచ్చన్న అంశాల గురించి చర్చించారు. కనగానపల్లి, రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాల్లో కొన్ని కీలక చెరువులకు మరమ్మతులు చేయాల్సి ఉందని.. అలాగే సాగునీటి కాలువల్లో కూడా పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు. అలాగే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నియోజకవర్గంలో కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పేరూరు ప్రాజెక్టు కింద భూములు ఇచ్చిన రైతులకు సంబంధించిన పరిహారంతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాల మీద కలెక్టర్ అనుకూలంగా స్పందించారు. నిధుల విడుదల పై సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ తో కూడా భేటీ అయ్యారు. మూడు మండలాల పరిధిలో శాంతిభద్రతలు, అక్కడ పరిస్థితుల గురించి చర్చించారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు చర్చకు వచ్చినట్టు సమాచారం. నియోజకవర్గం ప్రశాంతంగా ఉండటమే తమ లక్ష్యమని.. ఇందుకు పోలీసులు తీసుకునే చర్యలకు తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## రక్తదానం చేయండి -- ఆపదలో ప్రాణదాతలు కండి.

-మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకోవాలని తెలిపారు. అదే రోజున ఉదయం 6 గంటల నుంచి రెడ్ క్రాస్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం మొత్తంలో 8 వేల మంది రక్తదాతలను సమీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ముఖ్యంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే వివిధ శాఖల అధికారులు కూడా చురుకుగా పాల్గొని రక్తదానం చేయాలని సూచించారు. ప్రతి రక్తదాతకు రూ.3 లక్షల ప్రమాద భీమా సౌకర్యంతో పాటు స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్ బహుమతిగా అందజేయనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసేందుకు వచ్చే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ రక్తదానం వల్ల బలహీనత వస్తుందనే అపోహలు విడనాడాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయని, ఆరోగ్యానికి కూడా మేలు జరుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పారాచూట్ శిక్షణ లో సైనికునికి గాయాలు.

-మొదటిపేజీ తరువాయి

పారాచూట్లు ధరించి ఆకాశం నుంచి కిందకు దూకారు. ఈ క్రమంలో, చిన్నరాజ్ (25) అనే సైనికుడు కిందపడిపోవడంతో అతని కాలు విరిగింది. వెంటనే అతన్ని బళ్లారిలోని బిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, తదుపరి చికిత్స నిమిత్తం అతన్ని బెంగళూరులోని ఆర్మీ శిక్షణ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. బళ్లారిలోని ఐటీఐ కళాశాల మైదానంలో దిగిన ఒక ఆర్మీ హెలికాప్టర్ ద్వారా చిన్నరాజ్‌ను బెంగళూరుకు తరలించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.పారాచూట్లు ధరించి దూకినవారు సురక్షితంగా నేలమీద దిగిన తర్వాత, ఆర్మీ బస్సుల ద్వారా బెంగళూరుకు వెళ్లడం ఆనవాయితీ అని పోలీసులు పేర్కొన్నారు.

## చైనా సత్తా చాటిన మన ధర్మవరం “పట్టు”..!

**....ధర్మవరం చేనేతకు అంతర్జాతీయ ఖ్యాతి.**

**జాతీయ అవార్డు గ్రహీత డిజైనర్ నాగరాజును సత్కరించిన కలెక్టర్.**

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్.**



ధర్మవరం ఏప్రిల్ 18 సీమ వార్త.



చైనాలోని బీజింగ్, గ్యాంగ్జూ నగరాల్లో జరిగిన ‘వసంతమేళా-2026’లో ధర్మవరం చేనేత మగ్గాన్ని ప్రదర్శించి, మన పనితనానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన జాతీయ అవార్డు గ్రహీత, డిజైనర్ జూజారే నాగరాజును జిల్లా కలెక్టర్ శనివారం ఘనంగా సత్కరించారు.నాగరాజు నివాసానికి వెళ్లిన కలెక్టర్, ఆయనను శాలువా మరియు బొకేతో గౌరవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మరుగున పడుతున్న చేనేత రంగానికి నాగరాజు వంటి కళాకారులు ప్రాణం పోస్తున్నారని, వారి కృషి వల్ల సత్యసాయి జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. అనంతరం మగ్గంపై డిజైనింగ్ చేసే విధానం, గ్రాఫ్ తయారీ, ప్రింటింగ్ తదితర సాంకేతిక అంశాలను కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం పట్టు చీరల విశిష్టతను నాగరాజు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి,వెంకటరమణయ్య మున్సిపల్ కమిషనర్ ,తహసీల్దార్ సురేష్,చేనేత విభాగం నేతలు పరిసే సుధాకర్, కమతం కాటమయ్య, చేనేత అధికారులు సుబ్బానాయుడు, శీనా నాయక్, మరియు రెవెన్యూ సిబ్బంది, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# అసత్య ప్రచారాలు చేస్తున్న రఘు మేడ్జ్ పాఠశాల యాజమాన్యం

**– అక్రమ అడ్మిషన్లపై ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘాల పై బురద చల్లడం సరికాదు.**

**ధర్మవరం ఏప్రియల్ 18,సీమ వార్త :**

ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పడుతున్నటు వంటి రఘు మేడ్జ్ పాఠశాల వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అడ్మిషన్లతో నడుపుతున్నారని ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐవైఎఫ్, జిల్లా కార్యదర్శి సకల రాజా, ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య మాట్లాడుతూ, రఘు మేడ్జ్ స్కూల్ వారు అక్రమ అడ్మిషన్లు మరియు ముందస్తు ప్రచారాలు చేపడుతున్నారని,సైనిక్ నవోదయ రాష్ట్రీయ మిలిటరీ స్కూలు ఐఐటి, జేఈఈ, నీట్ ఒలంపియాడ్ వంటి వాటికి పర్మిషన్ లేకపోయినా కూడా పర్మిషన్లు ఉన్నాయని చెప్పి ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు. ధర్మవరం పట్టణంలో దశలవారీగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నటువంటి తరుణంలో రఘు మేడ్జి స్కూల్ పాఠశాల యాజమాన్యం వ్యాపారాలకు అడ్డు వస్తున్నారని విద్యార్థి సంఘాల నేతల పైన బురద చల్లేటువంటి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి వీటిపైన తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాల



నాయకులు డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యాశాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# ఎడ్ల బండ్ల ద్వారా సరుకుల రవాణా: సవరించిన ధరల ఒప్పందం

**బళ్లారి, ఏప్రిల్18 సీమవార్త:**

బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి(బళ్లారి చెంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ) ఆధ్వర్యంలో, ఏపిఎంసి పరిధిలో ఎడ్ల బండ్ల ద్వారా సరుకుల రవాణాకు సంబంధించి శనివారం నాడు బండ్ల నడిపే వారి సంఘం, బియ్యం వ్యాపారుల సంఘం మరియు బళ్లారి కిరాణా వ్యాపారుల సంఘం మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

బిడిసిసి అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ అధ్యక్షతన, గౌరవ కార్యదర్శి కె.సి. సురేష్‌బాబు సమక్షంలో జరిగిన సమావేశంలో; బండ్ల నడిపే వారి సంఘం ప్రతినిధులు బి. రాజేష్, నూర్; బియ్యం వ్యాపారుల సంఘం అధ్యక్షుడు జి. హనుమేష్, కార్యదర్శి ఆర్. రమేష్; మరియు బళ్లారి కిరాణా వ్యాపారుల సంఘం ప్రతినిధి బెల్లంకొండ వీరాంజనేయులు ఈ కొత్త ధరల ఒప్పందంపై సంతకాలు చేశారు. సరుకుల రవాణా ఛార్జీలను పెంచాలని బండ్ల నడిపే వారి సంఘం కార్యవర్గ సభ్యులు తమ సంస్థను కోరినప్పుడు, సంబంధిత వర్గాలన్నింటితో ఒక సంయుక్త సమావేశం నిర్వహించి, కొత్త ధరల పట్టికను రూపొందించి, ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ మరియు గౌరవ కార్యదర్శి కె.సి. సురేష్‌బాబు తెలిపారు.




ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎస్. దొడ్డనాగౌడ, కోశాధికారి సి.ఎస్. సత్యనారాయణ, పత్రికా, మీడియా కమిటీ ఛైర్మన్ టి. శ్రీనివాసరావు, కార్యక్రమాల కమిటీ ఛైర్మన్ నేకర నాగరాజు, పత్రికా ప్రచురణ కమిటీ ఛైర్మన్ కౌడికి హనుమేష్‌బాబు, ప్రత్యేక ఆహ్వానితులు కె.ఎం. భోగేష్ మరియు సంబంధిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వలస సర్పంచిగా నాగవేణి జితేంద్ర సేవలు అమోఘం

**– రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్**

**అమరాపురం ఏప్రిల్ 18 సీమవార్త**

మండల పరిధిలోని వలస గ్రామపంచాయతీ పరిధిలోని వీరపసముద్రం గ్రామంలో శనివారం సాయంత్రం సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తూ పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా నాగవేణిజితేంద్ర ల సన్మాన కార్యక్రమాన్ని వైకాపా నాయకులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్ పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు పదవి కాలంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేసినప్పుడే ఆయన పేర్కొన్నారు. వలస గ్రామపంచాయతీలో వైకాపా నాయకుడు జితేంద్ర తన పదవి కాలంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చడంలో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రజల నుండి ఆయన మన్ననలు పొందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లోను వైకాపా అభ్యర్థి



విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వైకాపా అధినేత జగన్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. తనను ఇంతగా అభిమానిస్తున్న వలస పంచాయతీ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని పదవి కాలం పూర్తి అయిన జితేంద్ర పేర్కొన్నారు. భాగంగా వైకాపా నాయకులు ప్రజలుఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక వలస పంచాయతీ వైకాపా కన్వీనర్ నాగేంద్రప్ప, మా మాజీ వైస్ సర్పంచ్ నవీన్ కుమార్, అమరాపురం మండల వైకాపా బీసీ సెల్ కార్యదర్శి ఎంజారప్ప, అమరాపురం మండల వైకాపా మైనార్టీ సెల్ కార్యదర్శి ఇషాక్, ఎంపీటీసీ ధనుంజయ, అమరాపురం మండల వైకాపా బీసీ సెల్ కార్యదర్శి మును కుమార్, విరుపసముద్రం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి కేంద్రంగా గురుకుల పాఠశాల

**– పత్రికా కథనాల తర్వాత తాత్కాలిక మార్పులు మాత్రమే!**

**– విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి**

**– తాత్కాలికం కాదు... శాశ్వత పరిష్కారం కావాలి – ప్రజా సంఘ నాయకులు హెచ్చరిక**

**ధర్మవరం రూరల్ (బత్తలపల్లి) ఏప్రిల్ 18 సీమవార్త :**

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న సమస్యలు పత్రికా కథనాల ద్వారా బయటపడిన తరువాత, ఈరోజు పాఠశాలలో కొంత మెరుగైన నిర్వహణ కనిపించినప్పటికీ, అది కేవలం తాత్కాలిక చర్య మాత్రమేనని బీఎస్పీ మరియు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు. వాస్తవ పరిస్థితులు మాత్రం మారలేదని వారు తీవ్రంగా విమర్శించారు.పాఠశాలలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెలుగుచూశాయి. ఈ అక్రమ వసూళ్లను వెంటనే నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఆర్థిక భారం మోపడం అనైతికమని వారు పేర్కొన్నారు.విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన నాయకులకు, “మీరు వచ్చినందుకే ఈరోజు పరిస్థితి ఇలా ఉంది, లేకపోతే ఇదే పరిస్థితి ఉండేది కాదు” అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను బెదిరించి సమస్యలు బయటకు చెప్పనీయరని కూడా ఆరోపించారు. ఇది పాఠశాల నిర్వహణలో ఉన్న అసలు పరిస్థితిని బయటపెడుతోందని నాయకులు తెలిపారు.హాస్టల్‌లో ఇరుకు గదులు ఉండటం వల్ల విద్యార్థులు తీవ్రమైన



ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కువ మంది ఒకేచోట ఉండటం వల్ల శ్వాసకోశ సమస్యలు, జ్వరాలు వస్తున్నాయని తెలిపారు. చిన్న ఆటోలో తీసుకొనిపోవడం వారిని ప్రమాదానికి గురి చేసే అవకాశం ఉంది ఏదైనా జరిగితే వారికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు అలాగే ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ వారికి విషయం తెలియజేస్తే వారే వచ్చి స్కూల్లో వైద్యం చేస్తారని ఈ విషయాన్ని మీరు విస్మరిచారని అక్కడ నర్సుని నిలదీశారు. డైనింగ్ హాల్ లేకపోవడంతో విద్యార్థులు ఎండలోనే భోజనం చేయాల్సి వస్తోంది, పక్కనే కాకులు తిరుగుతూ అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి, ఇది విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని హెచ్చరించారు. విష జ్వరాలు వచ్చినప్పటికీ, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించారు.ఇన్‌చార్జి మేడాన్ని ఆటో ఛార్జీల విద్యార్థులు పెట్టుకొని వెళ్తున్నారు అని ప్రశ్నించినప్పుడు “ప్రభుత్వం నుండి నిధులు రావు” అని చెప్పడం బాధ్యతారాహిత్యానికి ఉదాహరణ అని నాయకులు విమర్శించారు.అవసరమైన సదుపాయాలు లేకపోయినా, కేవలం పత్రికా కథనాల నేపథ్యంలో ముందస్తుగా ఏర్పాట్లు చేసి ఒకరోజు ‘షో’ చూపించడం నిజమైన పరిష్కారం కాదని అన్నారు.ఈ సమస్యలన్నింటిపై త్వరలోనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించిన నాయకులు, వెంటనే తమ డిమాండ్లను ప్రకటించారు: శాశ్వత డైనింగ్ హాల్ నిర్మాణం,హాస్టల్ గదుల విస్తరణ, సరైన వసతుల కల్పన,డ్రైనేజీ వ్యవస్థ శుభ్రపరిచే చర్యలు,అక్రమ వసూళ్లను పూర్తిగా నిలిపివేత,విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ,ప్రిన్సిపాల్ బాధ్యతాయుతంగా వ్యవహరించడం చేయాలని వారు పేర్కొన్నారు .విద్యార్థి సంఘాల హెచ్చరిక: విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ, గతంలో విద్యార్థుల సీట్లు “అమ్ముకున్న” చరిత్ర ప్రిన్సిపాల్ మేడం వద్ద ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ విషయంపై ఇన్‌చార్జితో నేరుగా చర్చించినట్లు తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్య పరిస్థితులు కొనసాగితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడితే సహించబోమని గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్ మాల్యావంతం రాంప్రసాద్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్,బత్తలపల్లి మండల కార్యదర్శి ఓబులయ్య, డివిజన్ ఇంచార్జి సంఘాల శీను, పీఎస్‌యూ నాయకులు మంజుల, నరేంద్ర, ఏఐఎస్‌బీ నాయకుడు పోతలయ్య, ఏఐఎస్‌ఎఫ్ నాయకుడు రాజా, బీఎస్పీ నాయకులు నారాయణ స్వామి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవిత కు ఘన సన్మానం.

**పెనుకొండ ఏఫ్రిల్ 18 సీమవార్త.**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉన్న సమయంలో పెనుకొండలో అన్నా క్యాంటీన్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం నాటికి 1000 రోజులు పూర్తి కావడంతో మంత్రిని ఘనంగా కూటమి నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ పేద ప్రజలకు ఐదు రూపాయలకే కడప నిండా అన్నం అందిస్తూ అన్నా కాంటీన్ ద్వారా మంత్రి సవత చేస్తున్న సేవలను కొనియాడారు.మంత్రి సేవాభావానికి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రమణ, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, పెనుకొండ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు



## వైయస్సార్సీపి సోషల్ మీడియా సభ్యుల సమావేశం




**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సీమవార్త :**

ధర్మవరం పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయంలో 3 వ వార్డ్ సోషల్ మీడియా విభాగంకు సంబందించిన కమిటీ సభ్యులతో ఇంచార్జ్ సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎటువంటి హామీలు ప్రజలకు నెరవేర్చలేదని రైతులకు, యువత,విద్య,ఆరోగ్యం అని వర్గాలకు కూటమి ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు.అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం లో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను కూడా కూటమి ప్రభుత్వం వైపు మాలుచుకొని మేము చేసాము అని చెప్పుకుంటున్నారన్నారు.ఇలాగే ప్రతి విషయం లోను అభివృద్ధి ఏమి లేదు కానీ కేవలం వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారి పైన మాత్రమే లేనిపోని బురదజల్లుతు ఉన్నారు.అధికార పార్టీ చేస్తున్న అన్యాయలు, దౌర్జన్యాలు ప్రతి ఒక్క విషయం ప్రజలకు సోషల్ మీడియా వేదికగా చేరాలని ఈ సమావేశం లో మాట్లాడం జరిగింది.త్వరలో పట్టణంలోని 40 వార్డుల సోషల్ మీడియా సభ్యులతో కేతిరెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో 3 వ వార్డ్ ఇంచార్జ్ శంకర తేజ,సోషల్ మీడియా టౌన్ ప్రెసిడెంట్ జక్కా భార్గవ్,అల్లాడి ప్రవీణ్,హరికృష్ణ,రాజశేఖర్ రెడ్డి,చెన్నారెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,దామోదర్, గౌతమ్ రెడ్డి, రాజారెడ్డి,పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక యువరైతు బావిలో పడి మృతి

**అమరాపురం ఏప్రిల్ 18 సీమవార్త**



మండల పరిధిలోని హేమావతి పంచాయితీ కెంకెర గ్రామానికి చెందిన వడ్డే హనుమంతరాయప్ప కుమారుడు వడ్డే కుమార్ ( 29) అనే యువరైతు అప్పుల బాధ తాళలేక బావిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. విద్యుత్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ, వ్యవసాయంపై మక్కుతో తనకున్న ఒకటిన్నర ఎకరా పొలంలో ఏడుబోర్లు తవ్వించుకున్నాడు. కానీ ఒక్క దానిలో కూడా చుక్కనీరు పడకపోవడంతో తీవ్ర నిరాశకు లోనై దాదాపు 10 లక్షల వరకు అప్పులు కావడంతో ఎలా తీర్చాలి అని మనోవేదనకు గురి అయ్యేవాడని కుటుంబ సభ్యులు, తండ్రి హనుమంత రాయప్ప తెలిపారు. ఎలక్ట్రిషన్ గా పని చేస్తూ, అప్పులు తీర్చలేని బాధతో ఇచ్చిన అప్పులు తీర్చకపోవడంతో మనస్థాపం చెంది బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. నిన్నటి సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి ఉదయం 9 గంటలైనా ఇంటికి రాకపోవడంతో ఊరంతా కలియతిరిగి వెతికామని గ్రామ సమీపంలోని గొంచి కారు నారాయణప్ప బావి దగ్గర వెళ్లి చూడగా అందులో పడి శవమై తేలియాడుతూ కన్న కొడుకు కనిపించడంతో. అక్కడే కన్నీరుకారుస్తూ తండ్రి హనుమంతరాయప్ప తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై వలీ భాష కు సమాచారాన్ని తెలియజేశారు. వెంటనే సంఘటన స్థలాన్ని హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్, స్థానిక పోలీసులు శ్రీ రంగప్ప శ్రీనాథ్ స్థానిక రెవెన్యూ అధికారుల సమక్షంలో వెళ్లి బావిలో పడిన కుమార్ మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు వీఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.

## లవ్ జిహాద్ ఉన్మాదానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ విజయవంతం-

**విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్**




**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 18 సేమవార్త :**

దేశవ్యాప్తంగా పెచ్చు మీరుతున్న లవ్ జిహాద్ ఉన్మాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రాంత పెద్దల సూచన మేరకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగ్ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి వెంగముని, జిల్లా కార్యదర్శి హరే సముద్రం నరేంద్ర కుమార్, జిల్లా కోశాధ్యక్షులు కరణం ప్రకాష్ రావు మాట్లాడుతూనాసిక్ టిసిఎస్ సంస్థలో ముస్లిం ఉద్యోగులు , మేనేజర్ల ద్వారా హిందూ ఉద్యోగ అమ్మాయిలపై జరిగిన లైంగిక వేధింపులు , బలవంతపు మతమార్పిడి కుట్రలను తీవ్రంగా ఖండిస్తూ, లవ్ జిహాదీ ఉగ్రవాది దిష్టిబొమ్మను, పొట్టి శ్రీరాములు కూడలిలో దగ్ధం చేయడం జరిగిందన్నారు. అక్కడనుండి శాంతియుత ర్యాలీగా వెళ్లి ఆర్డీవోను కలిసి లవ్ జీహాది ఉగ్రవాదులను గుర్తించి, కఠినమైన చట్టాలు చేసి శిక్షించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరంవీరి ద్వారా రాష్ట్రపతి కి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా సహ కార్య దర్శులు దేవరకొండ రామానుజులు గారు, రామ మోహన్ , జిల్లా మాతృ శక్తి సంయోజిక రాధమ్మ , జిల్లా సత్సంగ్ ప్రముఖ్ దివాకర్ రెడ్డి, జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ శ్రీ దుస్స కృష్ణ , జిల్లా గోరక్ష ప్రముఖ్ నరసింహ రెడ్డి , ధర్మ ప్రచార ప్రముఖ్ అక్కుల రెడ్డి, ప్రచార ప్రసార ప్రముఖ్ మురళి మోహన్ రెడ్డి , ధర్మవరం ప్రఖండ ఉపాధ్యక్షులు శ్రీ టేకూరి శేషాద్రి , కార్యదర్శి చింతా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.